# ఎపి విమానయాన రంగానికి ఎమిరేట్స్ తోడ్పాటు

## మౌలిక సదుపాయాల కల్పనపై ఎంఒయు

హైదరాబాద్: రాష్ట్రంలో విమానయాన రంగ అభివృద్ధికి తోడ్పడేందుకు ఎమిరేట్స్ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా ఇందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వంతో సహకరిస్తుంది. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందం(ఎంఒయు)పై ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ అండ్ గ్రూప్ చైర్మన్, సిఇఒ షేక్ అహ్మద్ బిన్ సయీద్ అల్ మక్తౌం, ఎపి ఆర్థిక అభివృద్ధి బోర్డు (ఎపిఇడిబి) సిఇఒ కృష్ణ కిశోర్ సంతకాలు చేశారు. రాష్ట్రంలో విమానయాన రంగ అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలు, పెట్టుబడుల విషయంలోనూ ఎమిరేట్స్ గ్రూప్ సహకారం అందిస్తుంది. రాష్ట్రంలో వైమానిక, విమానయాన రంగాలను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం మరింత చేయూత ఇస్తుందని ఎపిఇడిబి సిఇఒ చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాలు, అందుకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి విషయంలోనూ ఎమిరేట్స్ గ్రూప్ సహకరిస్తుంది.



ఎపి సిఎం చంద్రబాబు సమక్షంలో ఎంఒయుపై సంతకాలు చేస్తున్న ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ చైర్మన్ షేక్ అహ్మద్ బిన్ సయీద్, ఎపిఇడిబి సిఇఒ కృష్ణ కిశోర్

ఆంధ్రజ్యోతి Fri, 09 February 2018
epaper.andhrajyothy.com/c/26093262